RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 133 | ఏప్రిల్ 18, 2025 | వెల : రూ.3-00



**విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..!**

4లో..



## రైతులు అధైర్య పడొద్దు

### దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**వేద న్యూస్ శాయంపేట:**

మంగళ వారం సాయంత్రం కురిసిన అకాల వర్షం వలన భూపాలపల్లి నియోజక వర్గంలో పలు మండలాల్లో దెబ్బతిన్న పంటలను గురువారం శాయంపేట మండలంలోని కోల మల్లయ్య , గాజె చిరంజీవి లకు చెందిన అరటి తోటలను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడుతూ బుధవారం రోజున ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి పత్రాలను ఇచ్చాను అన్నారు.కావునా రైతులు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కోరారు. ఇట్టి విషయమును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు సహాయం అందేలా కృషి చేస్తానని భరోసాఎమ్మెల్యే రైతులకు బరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు రుణ మాఫీ చేసిందని, నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలి



వేద న్యూస్, శాయంపేట: 4లో..



# అమరవీరుల త్యాగాన్ని మరువలేం..

■ 2026, మార్చి31 వరకు నక్సలిజం అంతం ■ సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

**వేద న్యూస్, డెస్క్:**

దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఏపీఎఫ్, సీ ఆర్పీఎఫ్, ముఖ్యంగా దాని కోబ్రా బెటాలియన్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో నాలుగు జిల్లాలకే పరిమితమైన నక్సలి జం వచ్చే ఏడాది మార్చి 31 నాటికి అంతమవుతుందని అమిత్ షా అన్నారు. గురువారం మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో జరిగిన సీఆర్పీఎఫ్ 86వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. ముందుగా దేశం కోసం త్యాగం చేసిన సైనికులకు నివాళులు అర్పించారు.

నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ 400 కి పైగా ఫార్వర్డ్ ఆపరేటింగ్ స్థావరాలను ఏర్పాటు చేసిందని, ఈ కారణంగా ఆ ప్రాంతాలలో హింస 70 శాతానికి పైగా తగ్గిందని అన్నారు. కోబ్రా కమాండోలు కూంబింగ్‌కు వస్తున్నారని తెలిస్తే అత్యంత భయంకరమైన నక్సలైట్లు కూడా వణికిపోతారని అన్నారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదులతో పోరాడటం, ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడం, నక్సలైట్లను కేవలం నాలుగు జిల్లాలకే పరిమితం చేయడం వంటి వాటిలో సీఆర్పీఎఫ్ సేవలు అసమానమని అమిత్ షా కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటానికి సీఆర్పీఎఫ్ చేసిన త్యాగం మరువలేదని తెలిపారు. దేశంలో ఎప్పుడైనా అశాంతి వాతావరణం నెలకొంటే అక్కడ సీఆర్‌పీఎఫ్ ఉంటే తాను నిశ్చింతగా ఉంటానని చెప్పారు. సీఆర్పీఎఫ్ స్థాపించిన దగ్గర నుంచి 2000 మంది సైనికులు దేశ భద్రత కోసం వివిధ రంగాల్లో ఎన్నో తాగాలు చేశారని అమిత్ షా గుర్తు చేశారు. అమరవీరుల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.

2019లో రెండోవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దేశంలో వివిధ ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరపుకోవాలని నిర్ణయించామన్నారు. సైనికుల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని సైనికుల అభ్యున్నతి, గౌరవం, వారి కుటుంబ కోసం అనేక సౌకర్యాలు అందించేందుకు తాము కృషి చేస్తాం అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు.



## రెండు నెలల వ్యవధిలో ఆరుగురు మరణం..!

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

వేములపల్లి మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు మా పోరాటం ఆగదని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు.గురువారం అద్దంకి నార్కెట్పల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శిలతో కలిసి మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఈ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డప్పటికీ సర్వీస్ రోడ్డు నిర్మించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. గత రెండు నెలల్లోనే మండల కేంద్రానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి వెంట సర్వీస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు సిపిఐ పార్టీ మరింత బలంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శులు ఎండి సయ్యద్,లింగా నాయక్,రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, సీనియర్ నాయకులు రంగారెడ్డి కొర్ర శ్రీనివాస్, నాయక్ కార్మిక సంఘం నాయకులు పుట్టల కృష్ణయ్య,సిపిఐ నాయకులు పెదపంగా ఆనందం,మాతంగి సత్యం, బస్కా పరమేష్,జడ భీమయ్య ,సంపతి మహేష్, వలంపట్ల సుధాకర్,నెహ్రూ నాయక్ గుడుగుంట్ల విజయ్, మురళి,కుమ్మరి రాములు పాల్గొన్నారు.



## నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే..!

**వేద న్యూస్, హన్మకొండ :**

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేశారని ఆరోపిస్తూ ధర్నా నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది.

సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని అన్నారు. ఈ చర్య.. ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటం మరింత ఉధృతం చేస్తాం..

- 4 రోజుల నుంచి శాంతియుతంగా నిరసన చేపట్టాం
- జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే వరకు పోరాడుతాం
- తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే వరకు తమ పోరాటాన్ని ఆపేది లేదని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. గురువారం పోచమ్మ మైదాన్ సెంటర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకై జర్నలిస్టులు గత 4రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు, సాధారణ ప్రజలు, పలు పార్టీల నాయకులు, సంఘీభావం తెలిపి మాట్లాడారు. జర్నలిస్టులకు కచ్చితంగా డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నాం. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తమకు కేటాయించి వెంటనే ప్రొసీడింగ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఇకపై అందరిని కలుపుకొని పోరాటం మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టులు తెలిపారు.



**జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలి**

4లో..

# కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, మాజీమంత్రి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో పట్టణ అధ్యక్షులు అంజాద్ ఆలీ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సూర్యాపేట పట్టణ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీట్ లో కాంగ్రెస్ అధినాయకత్వం సోనియా రాహుల్ గాంధీ పేర్లను తొలగించాలని నిరసన చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరు తొలగిస్తేనే కొత్త రేషన్ కార్డు మంజూరు

**- ఎమ్మార్వో సత్యనారాయణ**



వేద న్యూస్, శాయంపేట:

కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు, కొత్త గా చేసుకొనే వారంతా ముందుగా తమ తల్లి, తండ్రి రేషన్ కార్డులో పేరు తొలగించుకుంటేనే మీసేవ ద్వారా కొత్త వాటికి దరఖాస్తు చేసుకోవాలి అని ఎమ్మార్వో కాలువల సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డు మంజూరు చేసేందుకు ప్రజా పాలన, ప్రజావాణి,గ్రామసభలు, మీసేవ కేంద్రం నుండి కొత్త దరఖాస్తులు స్వీకరించిందన్నారు. ఇందులో కొత్త రేషన్ దరఖాస్తులు,కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు సంబంధించినవి కూడా చాలావరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో చాలామంది వారి తల్లితండ్రి కార్డులో పేరు తొలగించకుండా దరఖాస్తులు చేశారు. దీంతో కార్డుల మంజూరుకు అధికారికి తలనొప్పిగా మారిందని తెలిపారు. ఎలా తొలగించాలి అంటే వివాహము జరిగిన మహిళలు పుట్టింట్లో ఉన్న రేషన్ కార్డులో తమ పేరును తొలగించాలంటే తెల్ల కాగితం వ్రాసి స్థానిక ఎమ్మార్వో కు అభ్యర్థన పెట్టాలన్నారు. వీటికి వివాహ ధ్రువీకరణ పత్రం లేదా పెళ్లి పత్రిక జతపరచి ఒకటి రెండు రోజులలో పేర్లను తొలగిస్తే అనంతరం కొత్త రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# స్కూటర్ స్టాండ్ నిర్వహకునిపై చర్యలు తీసుకోవాలి

**వేద న్యూస్, నర్సంపేట :**



నర్సంపేట పట్టణ కేంద్రం బస్టాండ్ ఆవరణలో నియమ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ లక్ష్మీ గణపతి స్కూటర్ స్టాండ్ నిర్వహణ ఉందని ఆరోపిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో డిబిపిఎస్ వ్యవస్థాపకులు అందే రవి మాదిగ, ఎల్ హెచ్ పిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్ మాదిగ, సిఓ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ నర్సంపేట బస్టాండు ఆవరణలో శ్రీ లక్ష్మీ గణపతి స్కూటర్ స్టాండ్ కాంట్రాక్టు నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించకుండా వారి యొక్క స్టాండ్ నడుపుచున్నారని అన్నారు. సదర్ స్కూటర్ స్టాండ్ కు పొందినటువంటి అనుమతిలో ఒకవైపు మాత్రమే దారి ఉందని కానీ నిర్వహకులు మరో మూడు దారులను ఏర్పరచుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనుమతులను భే ఖాతరు చేయడం వలన ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యానికి గురికావలసిన పరిస్థితి ఏర్పడుతుందని మండిపడ్డారు. కావున అధికారులు విచారణ జరిపి ఆ నిర్వాహకుడి మీద చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి రాష్ట్ర నేత, ఆరేపల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట దేవిడ్, మార్గ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులుఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బుట్ట నరేష్ , నేలమారి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామ అభిషేక్ రెడ్డి

# జన్మదిన వేడుకలు



**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధులు, వికలాంగుల ఆశ్రయములో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు ఆధ్వర్యంలో యువ నాయకుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సామ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎస్.కె. రషీద్, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, పద్మా రెడ్డి, దేశగాని సతీష్, నాగిరెడ్డి,కొంపల్లి ప్రశాంత్ యాదవ్,కొరవి గంగయ్య, పోలోజు మహేష్, నర్సిరెడ్డి, సురేష్ నాయక్, నరేష్, రాజశేఖర్,నవీన్ పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



వికలాంగుల హక్కుల పోరాట సమితి మిర్యాలగూడ నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు ఎండి అహ్మద్ ఖాన్ అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు,చేయూత పెన్షన్ 4000 రూపాయలు పెంచాలన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ స్వతంత్రంగా ఏర్పాటు చేయాలని వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. వికలాంగులకు డబుల్ బెడ్ ఇండల్లో మొదట ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగులకు స్థానిక సంస్థ ఎన్నికల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వికలాంగుల కార్పొరేషన్ సపరేట్ బడ్జెట్ కేటాయించి వికలాంగులకు రుణ సహాయం కల్పించాలి వికలాంగులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీ హెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 19వ తారీఖున వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాదులో జరుగుతున్నది కావున మిర్యాలగూడ నియోజకవర్గం నుండి వికలాంగులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కసిరెడ్డి చైతన్యరెడ్డి,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు రాచూరి సైదులు,గుగులోతు,మదన్ నాయక్,వల్లందాస్ శీను,మహిళా నాయకురాలు రత్నకుమారి,ఎండి కలీం,సుధాకర్,సైదిరెడ్డి,కిషన్ నాయక్,షర్ఫుద్దీన్,ఎస్.కె గౌస్,నశీర్ బాబా,జలీల్,నసీరుద్దీన్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్

# ఆధ్వర్యంలో నిరసన



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

ాయర్ పై దాడికి నిరసనగా మిర్యాలగూడ కోర్టును బైకాట్ చేయడం జరిగింది. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిశోర్ అనే లాయర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇక నైనా కళ్లు తెరావాలని,రోజు రోజుకు లాయర్ల పై జరుగుతున్న దాడుల వలన న్యాయవాదులకు రక్షణ కరువైందన్నారు. న్యాయ వాదుల పరిరక్షణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని కోరారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వ నికి మెమొరాండం ఇచ్చి నిరసన తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ,జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి భూపతి రెడ్డి,ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్,సాయి కుమార్, లింగంపల్లి శ్రీనివాస్,ఇబ్రహీం,వాకిటి శ్రీనివాస్,దూపాటి మట్టయ్య,రాయారపు భాస్కర్ నాయుడు,వీరేంద్ర నాయుడు,రెడ్డిపల్లి సైదులు, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,సిహెచ్ వీడి ప్రసాద్,శ్రీనివాస్,అలుగుబెల్లి వెంకటరెడ్డి, పవన్,పూసపాటి పరమేష్,స్వరాజ్యం, వెంకటరమణ, పద్మయ్య,ఈశ్రం కర్ణాకర్,బాణాల ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



మెట్ పల్లి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు గురువారం వారి నివాసం లో 2,19,000 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అందజేశారు. సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన టీవీకార్యదర్శి అందె మారుతీ,మొగిలి రాజేందర్,రాజు,బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిస్తున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది.

# రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

మెట్ పల్లి పట్టణంలో కార్మిక శాఖ కార్యాలయ ఆవరణ వద్ద గురువారం ఏఐటీయూసీ అనుబంధం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 21,22 తేదీలలో రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ లో జరిగే రాష్ట్ర నాలుగవ మహాసభల గోడ ప్రతిని టీ ఏస్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేనీ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర 4వ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర మహాసభలకు అధికసంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికశాఖలో పెండింగ్ లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని, నూతన లేబర్ కార్డులు జారీ చేయాలన్నారు. పాత కార్డులు రెన్యువల్ చేసి వివాహానికి రూ.1 లక్ష,ప్రసూతి కి రూ.50 వేలు, సహజ మరణంకు రూ.5 లక్షలు, ఆక్సిడెంట్ మరణానికి రూ.10 లక్షలు, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సెస్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం మానుకోవాలని, భవన



నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే ఉపయోగించాలని,సెస్ నిధులను సక్రమంగా వసూలు చేయాలని అన్నారు. 44 కార్మిక చట్టాలను కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చిన 4 కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎశమేని గణేష్,జిల్లా ప్రధానకార్యదర్శి రామిళ్ల రాంబాబు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్,జిల్లా కార్యవర్గ సభ్యుడు బిజనపెల్లి మనోహర్, మాతంగి శ్రావణ్, కాత వినయ్,చౌదరి శివకుమార్,జనగంరమేష్, మారం పెల్లిరాజశేఖర్,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు..!

**వేద న్యూస్, శాయంపేట :**



శాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎస్ వి కే కే ఫంక్షన్ హల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేసు నమోదుకు నిరసనగా బైక్ ర్యాలీ, నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు ఎమ్మెల్యే జీఎస్సార్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి, డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని ఎమ్మెల్యే విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ మోదీకి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు.బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు.ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నేతలు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దు

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం మార్కెట్ యార్డును మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణలు సందర్శించడం జరిగింది. మార్కెట్ యార్డు లోని ఐకెపి సెంటర్, మార్కెట్ పరిసరాలు సందర్శించి రైతులతో కలిసి మాట్లాడి ధాన్యం పరిశీలించారు.అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మార్కెట్ కి వచ్చిన రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతిఒక్కరికి సహకరించాలని సూచించారు.అలాగే మార్కెట్ లో నూతన గోదామ్ లు ఏర్పాటు పై చర్చించారు. శనివారం,మంగళవారం నిర్వహించే సంతకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరి మృతి



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఒక దానికి ఒకటి ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని షాబ్ నగర్ కు చెందిన గుంటినారాయణ(70) అనే వ్యక్తి గురువారం ఉదయం యోగ క్లాస్ కు వెళ్తుండగా మరొక ద్విచక్ర వాహనం వీరి వాహనాన్ని సంతోష్ టీ స్టాల్ వద్ద ఢీకొనడం జరిగింది.ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన నారాయణను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనను పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు.నారాయణ పతాంజలి నిత్య యోగ గ్రంథాలయంలో సభ్యుడు, రైతు వేదిక బ్యాచ్ లో సభ్యుడు గా ఉన్నారు యాక్సిడెంట్ చేసిన నవీన్ అనే వ్యక్తి పోలీసుల ముందు లొంగిపోయాడు నారాయణకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందనీ,కేసు నమోదు చేసుకొని ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగిందని వన్ టౌన్ ఎస్సై సైదిరెడ్డి తెలిపారు.

## వ్యభిచారం గుట్టు రట్టు చేసిన పోలీసులు

**వేద న్యూస్, నర్సంపేట :**

నర్సంపేట పట్టణ పరిధిలో మాదన్నపేట రోడ్డు లొ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీస్ ఆధ్వర్యంలో వ్యభిచార గృహం పై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు సెక్స్ వర్కర్లను ముగ్గురు విట్టలను 1000 కండోమ్ ప్యాకెట్స్, హెచ్ఐవి కిట్స్ ఐదు సెల్ ఫోన్లు రూ.2000 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని నర్సంపేట పోలీస్ స్టేషన్ కితరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో టాస్కోఫర్స్ పోలీసులు ఎస్సై అరుణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ధాన్యానికి మంచి ధర అందించాలి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**


సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తీసుక వచ్చే ధాన్యంకు మంచి ధర అందించి వారి కళ్లలో ఆనందం నింపాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా సంబందిత మార్కెట్ అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఆయన సందర్శించి రైతుల ధాన్యాన్ని పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో రైతులకు పడిన ధరలను పరిశీలించి రైతులకు మంచి ధర వేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యంకు మూడు రోజుల్లో రైతుల డబ్బులను వారి అకౌంట్లో జమ చేస్తుందన్నారు. అలాగే సన్న ధాన్యానికి బోనస్ క్వింటాకు రూ. 500 చెల్లిస్తుందని వివరించారు. మార్కెట్ ఐకెపి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తేమతాలు లేకుండా శుభ్రంగా తీసుకువస్తే వెంటనే కొనుగోలు చేయడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందవచ్చు అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి మార్కెట్ కు వచ్చే రైతులకు వేసవి కాలం దృష్ట్యా చల్లటి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. గురువారం మార్కెట్ కు 616 మంది రైతులు 19 వేల 198 క్వింటాల ధాన్యం తీసుకురాగా జై శ్రీరామ్ రకం ధాన్యంకు అత్యధికంగా క్వింటాకు రూ. 2,379 ధర లభించిందని అన్నారు.



ఆయన వెంట మార్కెట్ సెక్రటరీ సంతోష్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, యు డి సి ఖాసిం, కాంగ్రెస్ నాయకులు మర్ల కరుణాకర్ రెడ్డి, ధారావత్ ధర్మానాయక్, సిరివెల్లి సైదులు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శుక్రవారం ఏప్రిల్ 18, 2025



## ఈ నెల 20న ఉచిత వైద్య శిబిరం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 20 వ తేది ఆదివారం విద్యానగర్ 45 వ వార్డు లోని గండూరి జానకమ్మ - రామస్వామి వాటర్ ప్లాంట్ నందు, శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర నిలయం, పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య, ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించబడునని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం నేడు అనేక ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందిస్తుందని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా వైద్య పరిక్షలు ఉచితంగా అందిస్తారని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. కృష్ణ దాసు, బ్రాంచ్ ఇంచార్జ్ పవన్ కుమార్, మీలా వంశి, ముద్ద బిక్షపతి యాదవ్, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.




## కన్నుల పండువగా జయ స్కూల్ కిడ్స్ కన్వకేషన్

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీ నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు జయ కిండర్ గార్టెన్ కన్వకేషన్ ప్రోగ్రామ్ 2025 ను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాం డెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు వచ్చే విద్యాసంవత్సరంలో జయ స్కూల్ యాజమాన్యం పర్యవేక్షణలో పాఠశాల నిర్వహణ జరుగుతుందని, అత్యుత్తమైన జయ స్కూల్ సిలబస్ నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అందిస్తామని అన్నారు. చిన్నారి విద్యార్డులకు ఆటపాటలతో ఆధునిక సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి విద్యను అందజేస్తామని తెలిపారు. జయ యాజమాన్యంలో నడిచే ఈ విద్యాసంస్థలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతిల చేతుల మీదుగా విద్యార్డులకు కిండర్ గార్టెన్ కన్వకేషన్ సర్టిఫికేట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆటోనగర్‌కు త్వరలో మంచినీటి సరఫరా

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతినగర్:**

రామగుండం మున్సిపల్ పరిధిలోని 23వ డివిజన్ లో గత కొంతకాలంగా మంచినీటి సరఫరా కావడం లేదు.మంచినీరు లేక కాలని వాసులు పడుతున్న ఇబ్బందులను ఐఎన్టీయూసీ ఎన్బీసీ మెంబర్ బాబర్ సలీం పాష ,ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఈడీ చందన్ కుమార్ సమాంత దృష్టి కి తీసుకెళ్ళారు.దీంతో గురువారం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎజీఎం హెచ్ ఆర్ బిజోయ్ కుమార్ సిగ్ధర్,డిజిఎం సివిల్ ఎల్ ఆర్ ఎస్ రెడ్డి కాకతీయ నగర్ ,అటో నగర్ కాలనీలను పరిశీలించి రెండు మూడు రోజుల్లో శాశ్వతంగా మంచి నీరు అందించెల పైపు లైను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి ఆనంద్. జహీరోద్దీన్. గౌస్ పాషా శంకర మ్మ. శేఖర్‌ల స్థానికులు తది తరులు ఉన్నారు.




## స్టూడెంట్ కేబినెట్ ప్రమాణ స్వీకారం

**వేద న్యూస్,జ్యోతినగర్,ఎన్టీపీసీ**

సెయింట్ క్లేర్ స్కూల్ నూతన విద్యాసంవత్సరం స్టూడెంట్ కెబినెట్ ప్రమాణ స్వీకారం వేడుకను గురువారం స్కూల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఈడీ చందన్ కుమార్ సామాంత హాజరై మాట్లాడారు.లీడర్ షిప్ ను స్టూడెంట్ దశ నుంచి అలవరుచుకోవాలన్నారు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ డోమ్నిక్ స్టూడెంట్స్‌కు పతకాలు,బ్యాడ్జీలు అలకించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పూర్వ విద్యార్థిని గాంధీ హస్పిటల్ ఎండీ డాక్టర్ కె రమ్యక్రిష్ణ ,ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ ఆర్ బీజోయ్ కుమార్ సిగ్ధర్,ఫాదర్ రాయపు రెడ్డి,ఫాధర్ థామస్,వ్యాయమ టీచర్ సుదేష్,శ్యాం తది తరులు పాల్గొన్నారు.

# విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..!

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- ఇకపై మున్సిపల్ పనులపై రోజు రివ్యూ

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులతో ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ హాజరయ్యారు.మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం,డ్రైనేజ్, వాటర్,ఎలక్ట్రికల్ సప్లయ్,స్ట్రీట్ లైట్స్ ఇతర కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల



మార్కెట్,బస్టాండ్, ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ,చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే పట్టణంలో స్ట్రీట్ లైట్స్ లేని ప్రతీ వార్డ్ లో అతి త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు కావున పట్టంలోని ప్రధాన కాలువ నీ జెసిబి లు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలి ఆదేశించారు. ప్రతిసారి మీటింగ్ లో చెప్పడం పోవడం అవుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదు అని అధికారులు,సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే 48 గంటలకు ఒకసారి డే బై డే మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ పెడతామన్నారు. రోజు వారి పనులను అప్డేట్స్ తెలియజేయాలన్నారు. మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి ప్రజల్లోని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పలు విభాగాల అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పోషణ పక్వాడి కార్యక్రమం

- గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేకంగా పోషణ పక్షం 2025 కార్యక్రమం

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ - 4 లో పోషణ పక్వాడీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ పద్మ మాట్లాడుతూ గర్భవతిగా నిర్ధారణ అయినప్పటినుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజులపాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, గర్భిణీలు, బాలింతలకు సంరక్షణ పట్ల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి అవగాహన కల్పించడమే కాకుండా శిశువు పుట్టినప్పటినుంచి వెయ్యి రోజుల వరకు వారిని తామంతా మానిటర్ చేయనున్నట్లు తెలిపారు. అందుకోసమే పోషణ పక్వాడీ కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు కొనసాగనున్నట్లు తల్లుల, పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే



ధ్యేయంగా ఈ కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. ఈ పోషణ పక్వాడి కార్యక్రమం కిశోర బాలికలు, బాలింతలు, గర్భిణులను పోషకాహార లోపం నుండి విముక్తి చేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, మరుగుదొడ్డి ఉపయోగం, సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం, సురక్షితమైన మంచినీటిని తాగడం పై అవగాహన కల్పించడం, ఆహార పదార్థాలలో చిరుధాన్యాల ఉపయోగంలో భాగంగా వంటకాల ప్రదర్శన, రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించడం పోషణ పక్షం యొక్క కార్యక్రమాలని వాటన్నిటిని వివరంగా వివరించారు. గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత, అదనపు ఆహార విశిష్టత మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ సువర్ణ, అరుంధతి ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు, ఏఎన్ఎం శశికళ, ఆశా వర్కర్లు సుమలత, కవిత, తల్లులు ప్రవళిక, మౌనిక, మమత, శృతి, బిందు, సుచిత, కిశోర బాలికలు ప్రసన్న, సంధ్యారాణి, స్మైలీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యటక రంగ అభివృద్ధికి ఆధునిక సాంకేతికత కీలకం

- ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎమ్.కుమార్

**వేద న్యూస్, హైదరాబాద్ :**

టూరిజం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమని, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతికను వినియోగించి పర్యటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తే లక్షలాది ఉద్యోగావకాశాలు సృష్టించవచ్చని అన్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుమార్ మొగులారం. ప్రభుత్వ సిటీ కాలేజీ, కామర్స్ & మేనేజ్మెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు 'తెలంగాణ పర్యటక రంగం – వ్యాపార అవకాశాలు, సవాళ్లు' ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఒత్తిడులు తట్టుకోవడానికి, ఆధ్యాత్మిక భావనలతో, ప్రకృతి సౌందర్యాభిలాషతో పర్యటకులు వివిధ ప్రాంతాలను సందర్శిస్తారని, కొన్ని దేశాలు, రాష్ట్రాలు తమ ప్రధాన ఆదాయ వనరుగా పర్యటక రంగంపైనే




ఆధారపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా పర్యటక రంగ అభివృద్ధికి కోసం ఒక విధానాన్ని రూపొందించిందని గుర్తు చేశారు. సిటీ కాలేజి సమకాలీన అంశాలపై సదస్సులు నిర్వహిస్తూ ఇతర కాలేజీలకు స్ఫూర్తినందిస్తున్నదని అభినందించారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ డీన్ ఆచార్య కృష్ణ చైతన్య మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలు దేశవ్యాప్తంగా పర్యటకులను ఆకర్షిస్తున్నాయని, నూతన పర్యటక విధానంతో హొటల్స్, మోటల్స్, ట్రాన్స్ పోర్ట్ తదితర రూపాలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన డా.జె.నీరజ మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన చారిత్రక కట్టడంలో ఉన్న సిటీ కాలేజీలో పర్యటక రంగంపై సదస్సు నిర్వహించడం ఔచిత్యవంతంగా ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి రంగాలలో అవకాశాలున్న కోర్సులను అందించడానికి సిటీ కాలేజి ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు కామర్స్ విభాగం అధ్యక్షుడు డా.కె.మల్లికార్జునరావు. రెండు రోజుల సదస్సులో వివిధ కాలేజీల నుండి, విశ్వవిద్యాలయాల నుండి హాజరైన ఆచార్యులు పర్యటక రంగంలోని అన్ని అంశాలపై ఆలోచనాత్మక, ఆచారణయోగ్య సూచనలు చేశారని కన్వీనర్ డా.ఝాన్సీ రాణి తమ నివేదికలో తెలియజేశారు.

పత్ర సమర్పకులు ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. డా.శ్రీనివాస్, డా.విజయ్ పత్ర సమర్పకుల తరపున తమ అభిప్రాయాలను పంచుకుంటూ రెండు రోజుల సదస్సును చాలా బాగా నిర్వహించారని అన్నారు. లలిత చైతన్య సభ నిర్వహించగా డా.శిరీష వందన సమర్పణ చేశారు. ఇఫత్ ఉన్నీసా, డా. రవీంద్రబాబు, సైదులు, కావ్య, అరుణ, నరేశ్, ఫ్లోరెన్స్, త్రిశూల్, రామారావుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఇవ్వాలి

- రాచర్ల బాలరాజు డిమాండ్

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



దేశాయిపేట లక్ష్మీ టౌన్షిప్ పరిసరాల్లో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే వారికి ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు. గురువారం పోచమ్మ మైదానం జంక్షన్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్టుల శిబిరాన్ని, ఆయనతోపాటు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జర్నలిస్టులు ఆందోళన చేస్తున్నారని అయినప్పటికీ ప్రభుత్వం నుండి జిల్లా అధికారుల నుండి స్పందన కరువైందన్నారు.

దేశ ప్రజల సమస్యలను భద్రతను శాసన కార్యనిర్వాహక న్యాయశాఖ దృష్టికి తీసుకుపోవడంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టు వ్యవస్థ కొంతమంది కార్పొరేట్ శక్తుల ఆధీనంలో ఉన్న నేటి స్థితిలో స్థానికంగా వివిధ వర్గాల ప్రజా సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు పోవడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని ఆయన అన్నారు.

ప్రింటింగ్ మొదలు ఎలక్ట్రానిక్ ఆన్లైన్ మీడియాలలో పని చేస్తున్న జర్నలిస్టులకు రోజువారి కనీస వేతనం కూడా దక్కే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, జర్నలిస్టు అంటే గౌరవప్రదమైన వృత్తిగా మారింది తప్ప సంతోషకరమైన జీవన విధానం లేదన్నారు. కనీసం నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్న జర్నలిస్టులు గత ప్రభుత్వాన్ని ఇల్లు కట్టాలని కోరడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. తూర్పు నియోజకవర్గం నుండి మంత్రిగా, ఉన్న కొండా సురేఖ స్పందించి వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలి

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలో పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షాలు, గాలివానల కారణంగా పంట నష్టం జరగడంతో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అకాల గాలి వర్షానికి నష్టం జరిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది .తదనంతరం వారు మాట్లాడుతూ రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారాని వరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటలు నేలకూలి, నాశనమయ్యాయన్నారు. ఈ కారణంగా గ్రామాల్లో రైతులు అప్పుల బారిన పడే ప్రమాదంలో ఉన్నదని రైతుల పరిస్థితి నిజంగా హృదయాన్ని కలచివేస్తోంది. కొన్ని కుటుం బాల్లో పంటపై పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని తిరిగి పొందే అవకాశం లేకుండా పోయింది అని వారు అన్నారు. ప్రభుత్వం రైతులకు తక్షణమే పంట నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేసారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, మేకల సుమన్ కోమటి రాజశేఖర్, రైతులు, కోలా మల్లయ్య, కోలా కిషన్, అనుమాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత

- శ్రీ సీతారామ సేవా సమితి రూ.6వేలు ఆర్థిక సహాయం

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతినగర్:**

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన బెల్లాల అంజలీధర్ అనే ఆటో డ్రైవర్ లివర్ సంబంధిత సమస్యలతో ఈనెల 13న మృతి చెందాడు. ఇతని తండ్రి కూడా నెల రోజుల క్రితం చనిపోయాడు. నెల వ్యవధిలోనే ఇంట్లో ఇద్దరు పెద్ద దిక్కు కోల్పోవడంతో, అంజలీధర్ భార్య నాగమణి, ఇద్దరు పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఆర్థిక ఇబ్బందుల్లో తల్లడిల్లుతున్నారు. విషయం తెలిసిన శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించారు. శ్రీ సీతారామ సేవా సమితి ద్వారా మృతుని భార్యకు రూ.6,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబాన్ని దాతలు ఆదుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దర్నీ పోచం పటేల్ తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073